ప్రజాజ్యోతి

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
వరంగల్
సోమవారం 05-05-2025 పేజీలు : 6

## నేడు పాలకుర్తిలో కాంగ్రెస్ సన్నాహక సమావేశం

పాలకుర్తి మే 04/ ప్రజా జ్యోతి/ కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు కార్యాచరణ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సన్న హక సమావేశం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని బృందావన్ గార్డెన్ లో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వరంగల్ ఎంపీ డా కడియం కావ్య వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరీ ప్రతాప్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు.



5

# పరిష్కారం దిశగా అడుగులు..




వరంగల్, మే 4: భూ సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి స్థానంలో నూతన విధి విధానాలతో భూ భారతి చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. గత నెల 14వ తేదీన అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రంలోని నాలుగు మండలాలను పైలట్ మండలాలుగా ఎంపిక చేసి అమలు చేసింది. అనంతరం అన్ని జిల్లాల్లో ఒక్కో మండలాన్ని రెండో విడత పైలట్ మండలంగా ఎంపిక చేసి ఈనెల 5వ తేదీ నుంచి భూ భారతి అమలు చేయడానికి నిర్ణయించింది. ఇందులో భాగంగా జిల్లాలోని బుగ్గారం మండలాన్ని భూ భారతి పైలెట్ ప్రాజెక్టు మండలంగా ఎంపిక చేశారు. ఎన్నో ఏళ్లుగా తాము ఎదుర్కొంటున్న భూ సమస్యలు భూ భారతితోనైనా పరిష్కారం అవుతాయని రైతులు ఆశిస్తున్నారు. ఈనెల 5వ తేదీ నుంచి 8వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల అభిప్రాయాలు సేకరించడంతో పాటు క్షేత్ర స్థాయిలో ఉన్నతాధికారులు పర్యటించి భూ సమస్యలకు పరిష్కారం చూపనున్నారు. బుగ్గారం మండలంలో అధికారులను రెండు బృందాలుగా విభజించి గ్రామ సభలను నిర్వహించడానికి ప్రణాళికను ఖరారు చేశారు. ప్రతీ రోజు ఉదయం 10 గంటల నుంచి 4 గంటల వరకు నిర్ణీత రెవెన్యూ గ్రామాల్లో సభలు నిర్వహించనున్నారు.

- జిల్లాలో అమల్లోకి భూ భారతి చట్టం
- పైలట్ ప్రాజెక్టుగా బుగ్గారం మండలం ఎంపిక
- నేడు లాంఛనంగా ప్రారంభానికి ఏర్పాట్లు
- రైతుల్లో చిగురిస్తున్న ఆశలు

# రామ నామాన్ని జపించండి ‘సర్వం రామ మయం’ అవుతుంది

- బాల మానస మహా విద్యా పీఠం వ్యవస్థాపకులు శ్రీ లక్ష్మినారాయణ గురుభవాని
- దామెర మండలం పులుకుర్తి లో 1,116 దంపతులచే భక్తులతో మహాయజ్ఞం
- వైభవంగా హనుమాన్ మహాయజ్ఞం -మహాయజ్ఞం లో పాల్గొన్న ప్రముఖులు



దామెర, మే 04 (ప్రజాజ్యోతి)::

రామ నామాన్ని జపించండి ‘సర్వం రామ మయం’ అవుతుందని శ్రీ బాల మానస మహా విద్యా పీఠం వ్యవస్థాపకులు శ్రీ లక్ష్మినారాయణ గురుభవాని తమ భక్తులకు తెలిపారు. ఆదివారం హనుమకొండ జిల్లా దామెర మండలం పులుకుర్తి గ్రామ శివారులో 1,116 మంది దంపతులచే ధన్వంతరి సహిత హనుమాన్ మహా యజ్ఞం ఎంతో వైభవంగా నిర్వహించారు.

మిగతా 4లో...

# మెగా ఉచిత వైద్య శిబిరంకు విశేషస్పందన

**రావూరి నారాయణ,వరలక్ష్మి ల జ్ఞాపకార్థంగా వారి కుమారుడు రావూరి వెంకట్రామయ్య ఆధ్వర్యం లో వైద్యశిబిరం ఏర్పాటు**



**గార్ల,మే4 (ప్రజా జ్యోతి):**గార్ల మండలం పరిధి లో గల బుద్దారం గ్రామం లో కీర్తిశేషులు రావూరి నారాయణ వరలక్ష్మి జ్ఞాపకార్థంతో వారి కుమారుడు రావూరి వెంకట్రామయ్య, ఆధ్వర్యంలో గార్ల మండలం బుద్దారం గ్రామంలో స్థంబాద్రి హాస్పిటల్, స్పెషలిస్ట్ డాక్టర్లు మరియు 50 మంది సిబ్బందితో, ఉచిత వైద్యంతో పాటు మందుల పంపిణీ కూడా చేశారు. వైద్యులు క్యాన్సర్, న్యూరాలజీ, కార్డియాలజీ,ఆర్థోపెడిక్,యూరాలజీజనరల్ మెడిసిన్, పాల్గొని అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి చేసి చికిత్స తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. డాక్టర్లు వివిధ రకాల హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీస్, క్యాష్ లెస్ ట్రీట్మెంట్ సౌకర్యం కల్పించేటట్లు సౌకర్య%శీ% చేకూర్చారు.ఉచిత మెగా హెల్త్ క్యాంప్ కు వివిధ గ్రామాలు,తండాల నుండి సుమారు 360 మంది వరకు పాల్గొనడం, దాదాపు 65 వేల రూపాయల మందుల పంపిణీ చేశారు. విశేష స్పందన, రావడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు, పెద్దలు, ప్రజా ప్రతినిధులు అధికారులు రిటైర్మెంట్ డిఎం హెచ్ ఓ మాధవరావు, ఎస్.వెంకట్ రెడ్డి, ఎలమంచిలి వెంకటేశ్వరరావు, పి రమేష్ బాబు, ఆళ్ల సాంబశివరావు, జితేందర్ జైన్, తదితరులు గ్రామ పెద్దలు, పాల్గొన్నారు. భవిష్యత్తులో రావూరి వారిచే ఇంకా ఉచితంగా వైద్య సహాయ సహకారాలు ఇతర సేవా కార్యక్రమంలో చేస్తామని ప్రజలను ఉద్దేశించి రావూరి కుటుంబీకులు బంధువులు తెలిపారు.

# మోడీ పాలనలో ప్రమాదపు అంచున ప్రజాస్వామ్యం

## ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజా ఉద్యమాలే శరణ్యం

**ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**



**నర్సంపేట,మే4,(ప్రజాజ్యోతి):**బిజెపి మోడీ పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంఅంచున నిలిచిందని భారత రాజ్యాంగ పరిరక్షించి దేశాన్ని కాపాడడానికి, వినాశనకర విధానాలను వ్యతిరేకిస్తూ క్షేత్రస్థాయిలో ప్రజలను అప్రమత్తం చేసేందుకు కార్యకర్తల కృషి చేయాలని ఎంసిపిఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ కార్యదర్శి పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో వచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజలను సమీకరించి ఎక్కడికక్కడ పోరాటాలు చేపట్టాలని కోరారు. ఈరోజు ఎంసిపిఐ(యు నర్సంపేట డివిజన్ కమిటీ సమావేశం డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన నర్సంపేటలోని ఓంకార్ భవన్ లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశంలో బిజెపి మోడీ ప్రభుత్వం లౌకిక ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇచ్చి నియంతృత్వ పోకడలతో మతం పేరుతో రాజకీయాలు చేస్తూ గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ ప్రజలపై భారాలు వేస్తున్నారని నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నారని దేశభద్రతను ప్రజలను కాపాడడం విఫలం చెబుతున్నారని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే పహెల్గాంలో పర్యటకులపై ఉగ్రవాదుల దాడి అని అలాగే వ్యవసాయక దేశాన్ని కార్పొరేట్ దోపిడీ దేశంగా మార్చి వేశారని రైతుల కూలీల కార్మిక హక్కులు కాల రాశారని ఆందోళన వ్యక్తం చేశారు.ఇలాంటి పరిస్థితిలో బిజెపి మోడీ పాలన నుంచి దేశాన్ని కాపాడడానికి క్షేత్రస్థాయిలో ప్రజలను చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయాలని ఎక్కడికి అక్కడ ఆందోళనలు చేపట్టాలని కోరారు. అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న కుసుంభ బాబూరావు నాగెల్లి కొంరయ్య డివిజన్ నాయకులు కేశెట్టి సదానందం గాజుల వెంకటయ్య ఏఐసిటియు జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ మాసుక్ ఏఐఎఫ్డిఎస్ జిల్లా నాయకుడు మార్త నాగరాజు లతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమాజాన్ని మీడియా ప్రతిబింబించాలి

**- కేయూ దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ప్రొ. బి సురేష్ లాల్**

**వరంగల్ సిటీ, మే 04(ప్రజాజ్యోతి):** సమాజంలో చోటు చేసుకున్న పరిణామాలు, సంఘటనలను, రాజకీయం యొక్క చిత్రాన్ని ప్రజల మనోగతాన్ని మీడియా ప్రతిబించాలని కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం సంచాలకులు ప్రొఫెసర్ బి సురేష్ లాల్ చెప్పారు. కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం 2022 – 24 జర్నలిజం కోర్సు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమానికి దూర విద్య కేంద్రం సమావేశం మందిరంలో ఆదివారం జర్నలిజం విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ సంగని మల్లేశ్వర్ అధ్యక్షత వహించారు. సమావేశానికి ముందుగా పహల్గం లో ఉగ్రవాదుల దాడుల్లో మరణించిన వారికి సంతాపం తెలిపి రెండు నిమిషాలు మౌనం పాటించారు. పేదరికం, నిరక్షరాస్యత, ఆకలి లాంటి రుగ్మతలు లేని సమాజం ఉండాలని జర్నలిస్టులు తపనపడాలని ప్రొఫెసర్ బి సురేష్ లాల్ ఆకాంక్షించారు. జర్నలిస్టులు మంచి సమాజం కోసం నిరంతరం నిఘా వేసుకొని ఉండాలన్నారు. ప్రస్తుత ఆధునిక సమాజంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సామాజిక మధ్యమాల విస్తృతి మూలంగా ప్రపంచంలో ఏ సంఘటన జరిగిన క్షణాల్లో శరవేగంగా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. జర్నలిస్టులకు సృజనాత్మకత ఉండాలని ఆచార్య బి సురేష్ లాల్ సూచించారు. జర్నలిజంలో విస్తృత అవకాశాలు ఉన్నాయని వాటిని అందిపుచ్చుకోవడానికి జర్నలిజం విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ తో పాటు కాలంతో పోటీ పడి పనిచేసే తత్వం ఉండాలని ఆయన చెప్పారు.ప్రపంచీకరణ నేపథ్యంలో శాస్త్ర సాంకేతిక రంగంలో వచ్చిన మార్పు మూలంగా గుర్తించిన మేధ (ఏఐ) మిషన్ లర్నింగ్ (ఎంఎల్) మీడియా స్వరూపంలో మార్పేశాయనీ బి సురేష్ చెప్పారు. గౌరవ అతిథిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రజా సంబంధాల అధికారి, ప్లేస్మెంట్ ఆఫీసర్



డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజం పట్ల కుటుంబం పట్ల బాధ్యతగా వ్యవహరించాల న్నారు. జర్నలిస్టులు సత్ప్రవర్తనతో మెలగాలని చెప్పారు. జర్నలిజం కోర్స్ చదివితే సమాజాన్ని చదివినట్టుగా ఉంటుందని డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి చెప్పారు. తెలంగాణలోని వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల మట్టి వాసన తెలిసిన వ్యక్తిగా ఈ ప్రాంతానికి వచ్చానని ఆయన తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం కు చెందిన డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి జిల్లా నుంచి దేశ, రాష్ట్ర నలుమూలల్లో ప్రముఖ జర్నలిస్టులు వివిధ రంగాల్లో పనిచేస్తున్నారని ఆయన చెప్పారు. వరంగల్ లోని జనధర్మ, వరంగల్ వాణి దినపత్రికలను తాను లెటర్ ప్రెస్ లో చూసానని ప్రస్తుతం డిజిటల్ మీడియాను చూస్తున్నానని డాక్టర్ వెంకటరమణ గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జర్నలిజం విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ జర్నలిజం కోర్స్ చదివిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలకు కొదవ లేదన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిజం విభాగం అధ్యాపకులు కంజర్ల నరసింహారాములు, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, ఈర్ల సురేందర్, చిరంజీవి, డాక్టర్ శంకర్, సిబ్బంది ప్రసుప్, విద్యార్థులు ఈర్ల కుమార్, దుబాసి రవీందర్, బి కమలాకర్, పున్నం చందర్, సునీత, మహోన్నత, కే బాబూరావు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి హై స్కూల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**రాయపర్తి మే 4 ప్రజా జ్యోతి:** మండలంలోనిమైలారం గ్రామంలో శ్రీ సాయి హై స్కూల్ లో 2004-2005 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు 20 సంవత్సరాల అనంతరం ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక గా పేరుపొందిన ఈ కార్యక్రమం ఒక మైలురాయి మిగిలింది.పూర్వ విద్యార్థులు తమ బాల్య స్నేహితులను 20 ఏళ్ల తర్వాత మళ్లీ కలుసుకుని, చిన్ననాటి జ్ఞాపకాలు పంచుకున్నారు. వారు తమ గురువులకు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించగా, ఉపాధ్యాయులు అందరికీ ఆశీర్వచనాలు, దీవెనలు అందించారు. ఆటలు, పాటలు, గత అనుభవాల భాగస్వామ్యం, మరియు స్నేహ పూర్వక సంభాషణలతో ఈ సమావేశం ఎంతో అనుభూతిని



ఏర్పరచింది.ఈ కార్యక్రమానికి శ్రీ సాయి హై స్కూల్కు గతంలో సేవలందించిన ప్రధానోపాధ్యాయులు సి హెచ్. రఘు, రవీందర్, తాళ్ల వెంకటరెడ్డి, జక్కుల కుమార్, ఆరుట్ల రామకృష్ణ చార్యులు, ఏలియా , పి రవీందర్ ఉపాధ్యాయులు , బాల్య మిత్రుడు తదితరులు పాల్గొన్నారు.

# గట్లనర్సింగపూర్‌లో కాంగ్రెస్ పార్టీ నుంచి నలుగురు బహిష్కరణ

**భీమదేవరపల్లి మే 4 ప్రజాజ్యోతి:** కాంగ్రెస్ పార్టీ నలుగురి కార్యకర్తలను పార్టీ నుండి బహిష్కరించినట్లు గ్రామ శాఖ నాయకులు తెలిపారు. మండలంలోని గట్లనర్సింగపూర్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ సిద్ధాంతాలకు, కార్యకలాపాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న నలుగురు సభ్యులను పార్టీ నుండి బహిష్కరించింది. వారిలో బొల్లంపల్లి కాంతారావు (రాజు), అంబాలరాజ్‌కుమార్, వెంకటయ్య బొల్లంపల్లి రాజయ్య (షర్క్) లను పార్టీ నుంచి తొలగిస్తున్నట్లు గట్ల నర్సింగాపూర్ కాంగ్రెస్ గ్రామ శాఖ ప్రకటించింది.ఈ నలుగురు సభ్యులు గత కొంతకాలంగా పార్టీలో ఉంటూ పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా వ్యవహరించారని, కార్యకర్తలను, ఇందిరమ్మ కమిటీ సభ్యులను బెదిరిస్తూ, దుర్భాషలాడుతూ పార్టీ ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేశారని గ్రామ శాఖ ఆరోపించింది. ఈ నేపథ్యంలో, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,



కమిటీ పార్టీ కార్యకర్తలు కలిసి ఈ నలుగురిని పార్టీ నుంచి బహిష్కరించాలని నిర్ణయించారు.ఈ రోజు నుండి వారికి, కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని గ్రామ శాఖ స్పష్టం చేసింది. పార్టీ పేరు చెప్పి వారు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టినా తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.ఈ సమావేశంలో గూళ్ళ పూర్ణ, పొన్నాల మురళి, నగరబోయిన నాగరాజు, పెద్ద బోయిన హరికృష్ణ, బొల్లంపల్లి సంజీవ్,బొల్లంపల్లి ప్రకాష్, సట్ల మధు, రంగు మగదీష్, మాడ్గుల అమర్, బొల్లంపల్లి రంజిత్ ,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు వేసవి ఉచిత శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**హెచ్ఎం జెడ్ పి హెచ్ ఎస్ కొత్తూరు**

**రాయపర్తి, మే 04, ప్రజా జ్యోతి:** కొత్తూరు గ్రామంలోని పాఠశాలల విద్యార్థులు ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి అనీ పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయ బృందం కోరారు.కొత్తూరు జడ్పీ హెచ్ ఎస్ స్కూల్లో మే 5 నుండి మే 19 వరకు 15 రోజుల వేసవి ఉచిత శిక్షణ శిబిరం. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారము వేసవిలో విద్యార్థులకు ఉచిత శిక్షణ అందించడం జరుగుతుంది.

ఈ శిక్షణ శిబిరంలో గ్రామంలోని ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలలలో చదువుతున్న బాలబాలికలే గాక ఇతర ప్రభుత్వ పాఠశాలలకు ,హాస్టల్లో ఐదవ తరగతి పూర్తి చేసుకుని ఆరో తరగతి నుండి 9వ తరగతి పూర్తి చేసుకుని 10వ, తరగతికి వెళ్ళిన విద్యార్థినీ విద్యార్థులు శిబిరంలో శిక్షణ పొందడానికి అర్హులు. ఈ శిబిరం ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు ఆటలు, పాటలు ,యోగా, స్పోకెన్ ఇంగ్లీష్, నృత్యం, చిత్రలేఖనం, జీవన నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అలాగే బాలబాలికలకు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం స్నాక్స్ (అల్పాహారం )కూడా ఇవ్వడం జరుగుతుంది .కావున రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారి నిర్వహిస్తున్నటువంటి ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాం.

# నర్సంపేట మార్కెట్ యార్డ్‌ను సందర్శించిన:జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**నర్సంపేట,మే 4,ప్రజాజ్యోతి:** నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో గల పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం పరిశీలించారు.ఇటీవల అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసినట్లు వచ్చిన వార్తల నేపథ్యంలో,మార్కెట్‌లో అధికారులు, రైతులు తీసుకుంటున్న జాగ్రత్తలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "అకాల వర్షాల ప్రభావం నుంచి ధాన్యాన్ని రక్షించేందుకు రైతులు టార్పాలిన్ కప్పి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి, పాడి క్లీనర్ ద్వారా శుభ్రపరచి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కొనుగోలు కేంద్రాల నిర్వహణ, సిబ్బంది పనితీరు, ధాన్యం నాణ్యత, రైతుల అవసరాలు, డబ్బు చెల్లింపులు తదితర అంశాలను పరిశీలించారు. ధాన్యాన్ని వేగవంతంగా మిల్లులకు తరలించాలని అధికారుల కలెక్టర్ ఆదేశించారు. కేంద్రాలలో ప్యాడి క్లీనర్ లు, గన్ని బ్యాగులు, తాగునీరును అందుబాటులో ఉంచాలని సూచించారు.రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. ధాన్యం రవాణాకు సరిపడా వాహనాలను,ధాన్యం ఎగుమతులు,దిగుమతులు వెంటనే జరిగేలా అవసరమైన హమాలీలను సమకూర్చుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన రెండు రోజుల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యేవిధంగా ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, ఆర్డీఓ ఉమారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, కార్యదర్శి జి.రెడ్డి, తహసీల్దార్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రాయపర్తి ,మే 4, ప్రజా జ్యోతి:** పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని, ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు రాయపర్తి మండలం, బూర హన్ పల్లి గ్రామానికి చెందిన,కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంత కర్రయ్య శనివారం సాయంత్రం అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించిన రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి భూరాహన్ పల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు ఇంతలా వీరా రెడ్డి, మండల ఏస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య కొండూర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గిరిగాని రాజు యూత్ నాయకులు కప్పల అనిల్,పీరని ప్రవీణ్మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం




**భీమదేవరపల్లి మే 04 ప్రజా జ్యోతి...** మండలంలోని కొత్తకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1999...2000 సంవత్సరము లో పదవ తరగతి చదివిన విద్యార్థుల అపూర్వ సమ్మేళనం సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన సిల్వర్ జూబ్లీ వేడుకలలో పూర్వ విద్యార్థులు పాల్గొని 25 సంవత్సరాల క్రిందట తాము చదువుకున్న పాఠశాల రోజులు గుర్తు చేసుకున్నారు. ఒకరికొకరు కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఆటపాటలతో రోజంతా ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు .రాబోయే రోజుల్లో ఆరోగ్యం గురించి మెలకువలు పాటించాలని గుర్తు చేసుకున్నారు .కలిసి సహపంక్తి భోజనం చేశారు. మృతి చెందిన ,చదువు చెప్పిన గురువులు తోటి మిత్రులకు నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని నాళ్ళ సరిత కూతురు సాయి నిహిత చేసిన పలు నాట్యాలు పలువురిని మంత్రముగ్ధులను చేశాయి. ఇకనుండి అందరూ అందుబాటులో ఉండి ప్రతి ఒక్కరి కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులతో పాటు విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

# తాటి చెట్టు పై నుండి జారిపడి గీతా కార్మి కునికి తీవ్ర గాయాలు

**ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి.**

**రాయపర్తి ,మే 4, ప్రజా జ్యోతి:** ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి జారిపడి గీత కార్మికుడుతీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలోని కొత్తూరు గ్రామంలో ఆదివారం చోటుచేసుకుందనీ ఎస్సై శ్రవణ్ కుమార్ తెలిపారు.మృతుని భార్య నాలం మనెమ్మ ఫిర్యాదులో తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన గీత కార్మికుడు నాలం యాదగిరి తండ్రి సాయిలు వయస్సు 57 సంవత్సరాలు దినచర్యలో భాగంగా శనివారం సాయంత్రం కల్లు గీయడం కోసం తాటి చెట్టు ఎక్కి కల్లు గీసి దిగుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడడం తో నడుముకు పొట్టకు వెన్నుపూస కు తీవ్ర గాయాలు కాగా స్థానికులు మంద వెంకటయ్య ,కొండ భాస్కర్లు గుర్తించి తన భార్య అయిన నాలం మానెమ్మకు, కుటుంబ సభ్యులకు తెలుపగా స్థానికుల సహాయంతో 108 వాహనంలో ఎంజీఎం కు తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం మృతి చెంది నాడని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం అనంతరం శవాన్ని కుటుంబ సభ్యులకు అందచేచడం జరిగిందన్నారు.

# బొంత కర్రయ్య మృతి పార్టీకి తీరని లోటు

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.**



**రాయపర్తి ,మే 04, ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం బురాన్ పల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బొంత కర్రయ్య ఆదివారం అనారోగ్యం తో మరణించగా, వారి పార్థివ దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించిన రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహాయజ్ఞంతో లోక కళ్యాణం, సమాజ శ్రేయస్సు కలుగుతుంది

**ధన్వంతరి సహిత హనుమాన్ మహా యజ్ఞం లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి**



**దామెర, మే 04 (ప్రజాజ్యోతి)::** మహాయజ్ఞంతో లోక కళ్యాణం, సమాజ శ్రేయస్సు కలుగుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి పేర్కొన్నారు. దామెర మండలం పులుకుర్తి గ్రామ శివారులోని సద్గురు లక్ష్మీనారాయణ గురు భవాని ఆధ్వర్యంలోని శ్రీ బాల మానస మహా విద్యాపీఠం ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న ధన్వంతరి సహిత హనుమాన్ మహా యజ్ఞం మూడవ రోజు కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయచందర్ రెడ్డి యజ్ఞ మండపానికి విచ్చేసి పూజారుల ఆశీర్వాదం పొందారు. అనంతరం యజ్ఞంలో పాల్గొంటున్న భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ధార్మిక చైతన్యం పెంపొందించడంతో పాటు యువతలో సాంస్కృతిక విలువలను బలపరుస్తాయని పేర్కొన్నారు. విద్యాపీఠం నిర్వహణ కమిటీ సభ్యులతో భేటీ అయి వారు చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. యజ్ఞ నిర్వహణలో పాలుపంచుకున్న సర్వరాలికులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్ను సతీష్, స్వర్ణలత, పెరుక సత్యం,బత్తుల సుమంత్, హేమలత పలువురు స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# రామ నామాన్ని జపించండి 'సర్వం రామ మయం' అవుతుంది

- బాల మానస మహా విద్యా పీఠం వ్యవస్థాపకులు శ్రీ లక్ష్మినారాయణ గురుభవాని
- దామెర మండలం పులుకుర్తి లో 1,116 దంపతులచే భక్తులతో మహాయజ్ఞం
- వైభవంగా హనుమాన్ మహాయజ్ఞం -మహాయజ్ఞం లో పాల్గొన్న ప్రముఖులు





**దామెర, మే 04 (ప్రజాజ్యోతి)::**
రామ నామాన్ని జపించండి 'సర్వం రామ మయం' అవుతుందని శ్రీ బాల మానస మహా విద్యా పీఠం వ్యవస్థాపకులు శ్రీ లక్ష్మినారాయణ గురుభవాని తమ భక్తులకు తెలిపారు. ఆదివారం హనుమకొండ జిల్లా దామెర మండలం పులుకుర్తి గ్రామ శివారులో 1,116 మంది దంపతులచే ధన్వంతరి సహిత హనుమాన్ మహా యజ్ఞం ఎంతో వైభవంగా నిర్వహించారు. గత మూడు రోజులు పూజలు నిర్వహించి.. ఈ కార్యక్రమాన్ని ఆదివారం శ్రీ హనుమాన్ శోభాయాత్ర తో ముగించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహా యజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల మానస మహావిద్య పీఠం వ్యవస్థాపకులు శ్రీ లక్ష్మీనారాయణ గురుస్వామి మాట్లాడుతూ.. మా గురువులు దండి పీఠాదిపతి ఆశీర్వాదంతో ఇప్పటికీ ఆరుసార్లు విజయవంతంగా మహా యజ్ఞం పూర్తి చేసినట్టు ఆయన తెలిపారు. లోక కళ్యాణార్థం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మహా యజ్ఞం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మహా యజ్ఞంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేస్తున్నారని పేర్కొన్నారు. పులుకుర్తి గ్రామంలో శ్రీ చక్రం నిర్మిస్తున్నామని తెలిపారు. ఆ శ్రీ చక్రంలో అనేక మంది దేవతలు కొలువై ఉంటారు. ఆ శ్రీ శక్తిని భక్తులు గ్రహించి ఆయురారోగ్యాలతో సుఖ శాంతులతో వర్ధిల్లాలని పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహా యజ్ఞ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెసరు విజయ చందర్ రెడ్డి డి.ఎస్.పి జూపల్లి శివరామయ్య తదితరులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. భరతనాట్య బృందం చేసిన నృత్యాలు ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు చేసిన భరతనాట్యం మరియు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకర్షించాయి. నృత్యాలు చేసిన చిన్నారులను పలువురు అభినందించారు.ఈ యజ్ఞంలో భక్తులకు సేవ చేయుటకు కరీంనగర్, హైదరాబాద్ తదితర దూర ప్రాంతాల నుండి స్వామీజీ శిష్య బృందం విచ్చేసి యజ్ఞంలో పాల్గొన్న భక్తులకు సేవ చేశారు. సేవలు చేసిన భక్తులకు ట్రస్ట్ తరపున ప్రశంస పత్రాలు అందించి మహిళా భక్తులను మరింత ప్రోత్సహించారు. మహా యజ్ఞం ముగింపు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



# మెడికవర్ హాస్పిటల్‌లో ఆధునిక వైద్య పరిజ్ఞానంపై మెగా సిఎంఈ కార్యక్రమం

**వరంగల్ సిటీ, మే 04 (ప్రజాజ్యోతి):**
మెడికవర్ హాస్పిటల్స్, వరంగల్ వారి మెగా కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్ (సి ఎం ఈ) కార్యక్రమాన్ని ఆదివారం నగరంలోని హంటర్ రోడ్ లో గల కోడం కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ వైద్య నిపుణులు, స్పెషలిస్టులు మరియు వైద్య రంగంలో పనిచేస్తున్నవారు హాజరై, వైద్య రంగంలో తాజా అభివృద్ధులు, ఆధునిక సాంకేతికతలపై తమ అనుభవాలను పంచుకున్నారు. అనంతరం ఆక్యూట్ స్ట్రోక్ ప్రోటోకాల్స్, పల్మనాలజీలో క్రయోథెరపీ, రోబోటిక్ హృదయ శస్త్ర చికిత్స, సెప్సిస్ మేనేజ్‌మెంట్ వంటి ముఖ్యమైన అంశాలపై విశేషమైన సెషన్లు నిర్వహించారు. ఈ సెషన్లలో నిపుణులు తమ క్లినికల్ అనుభవాలను పంచుకున్నారు. మెడికవర్ హాస్పిటల్స్, నిరంతర వైద్య విద్య మరియు ఉత్తమ ఆరోగ్య సేవలందించడంలో తన కట్టుబాటును మరోసారి నిరూపించుకుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షఫీ, కార్డియాలజిస్ట్, డాక్టర్




ఆర్ శ్రావణ్, కార్డియాలజిస్ట్, డాక్టర్ సునీల్, సర్జికల్ గ్యాస్ట్రో, డాక్టర్ ప్రదీప్ విట్ట, న్యూరో సర్జన్, డాక్టర్ పూర్ణచంద్, పల్మలోజిస్ట్, డాక్టర్ లక్ష్మి దీపక్ నాగూర్, క్రిటికల్ కేర్,డాక్టర్ కే నాగార్జున రెడ్డి, ఐఏఎం అధ్యక్షుడు డాక్టర్ అల్లాడి సృజన్, కన్సల్టెంట్ కార్డియోథోరాసిక్ అండ్ వాస్క్యులర్ సర్జన్ ఇక ప్రియాంక, కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్, మెడికవర్ హాస్పిటల్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ మహేష్ డిగ్లోకర్, మార్కెటింగ్ హెడ్ హరినాథ్ గుప్తా, మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**చెన్నారావుపేట మే04( ప్రజా జ్యోతి):**
చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకుడు కంచ కుమారస్వామి తండ్రి కంచ కట్టయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబానికి నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు 11,000/-(పద కొండు వేలు) రూపాయలు ఆర్థిక సహాయం బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బుర్ర సుదర్శన్ గౌడ్ అందివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మొగిలి కేశవ రెడ్డి, బోడ భద్రు,గుర్రం రవి,భూక్యా రవీందర్ , దేవ్ సింగ్,అబ్బాధాసి భాస్కర్, మరపల వీరాస్వామి,మొర్రి కట్టయ్య,బర్ల యాకయ్య, భూక్యా బాల్ సింగ్,బండి రమేష్, మేడి సుధాకర్, మరాఠీ కట్టయ్య,రామగొని రవి,లింగాల సారం గం, ముత్యాల సారంగం, మండల వీరాస్వామి, లింగాల రామ్మూర్తి, మొరుగు నారాయణ,భీంసింగ్, కుండె రాములు తదితరులు పాల్గొన్నారు.



# పైరవీలు లేకుండా నిరుపేదలకు ఇల్లు అందించాలి

**బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజు**

**భీమదేవరపల్లి మే 04 ప్రజాజ్యోతి....**ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు గృహ నిర్మాణ సాయం అందించేందుకు ప్రారంభించింది. అయితే, ఈ పథకం అమలులో హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉండే వ్యక్తులకు, ఒకే సామాజిక వర్గానికి చెందిన పలువురికి ప్రాధాన్యత ఇవ్వడం, దళారుల ద్వారా డబ్బులు వసూలు చేయడం వంటి ఆరోపణలు వెలువడుతున్నాయి. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో కాంగ్రెస్ అనుకూలులకు ప్రాధాన్యత ఇవ్వడం, అలాగే, సర్వేలు నామమాత్రంగా జరిగి, అధికారుల విచారణ పేరుతో కాలయాపన జరుగుతున్నట్లు అనుమానాలు ఉన్నాయని బిఆర్ఎస్ నాయకులు కొత్తకొండ గ్రామ శాఖ అధ్యక్షులు కోక్కర కొండ రాజు ఆరోపించారు. మండలంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లు మంజూరు చేయాలని రాజు కోరారు.మొత్తంగా, ఇందిరమ్మ ఇల్లు పథకం అమలులో మండల వ్యాప్తంగా రాజకీయ దళారుల దందా వంటి సమస్యలు ఎదురవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ నేతలే కొందరు ఇండ్ల మంజూరు పై విమర్శలు చేయడం నిదర్శనం అన్నారు. ప్రభుత్వం ఈ అంశాలను పరిగణనలోకి తీసుకొని, పారదర్శకతతో కూడిన విధానాలను అమలు చేయడం అవసరమని సూచించారు.



# అంబేద్కర్ జయంతి సమ్మ న్ అబియాన్ కార్యక్రమం

**రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులతో సమావేశం**
**మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్**



**వర్ధన్నపేట, మే 4 (ప్రజా జ్యోతి):**
బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్న అంబేద్కర్ సమ్మాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం వర్ధన్నపేట నియోజకవర్గంలో వర్ధన్నపేట, ఇల్లంద గ్రామంలోని పలు రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులతో సమావేశం నిర్వహించిన మాజీ శాసన సభ్యులు,బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... డా,, బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని భారతీయ జనతా పార్టీ నాయకత్వం ఎంత గౌరవించుకుంటుందో వివరించారు. అంబేద్కర్ పట్ల ఉన్న భక్తి, గౌరవంతో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన ఆశయాలను, ఆలోచనలను ప్రభుత్వ పరంగా, పార్టీ పరంగా అమలు చేసే విధంగా అనేక కార్యక్రమాలు చేపడుతోంది. నెహ్రూ, రాజీవ్, రాహుల్ గాంధీ వరుసగా బీసీలకు, ఎస్సీ, ఎస్టీలకు అంబేద్కర్ కల్పించిన హక్కుల్ని కాలరాస్తూ వచ్చారు. కులాల ఆధారంగా రిజర్వేషన్లు వద్దని అప్పట్లో ప్రధాని నెహ్రూ ముఖ్యమంత్రులకు లేఖలు రాశారు.అంబేద్కర్ కి భారతరత్న ఇవ్వకుండా, ఆయనను ఓడించిన వ్యక్తికి పద్మభూషణ్ అవార్డు ఇచ్చిన గోరమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీదనీ, కానీ ప్రధాని నరేంద్ర మోది ప్రభుత్వం మాత్రం బాబా సాహెబ్ అంబేద్కర్ నడయాడిన ప్రదేశాలను పంచ తీర్థాల పేరుతో అభివృద్ధి చేసిందని,వారు కల్పించిన రాజ్యాంగ బద్ధమైన హక్కులను మాత్రమే పాటిస్తూ ఆయనకు నిజమైన నివాళులు అర్పిస్తోంది కేవలం బిజెపి పార్టీ మాత్రమే అని వివరించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల ఎల్లయ్య రిటైర్ టీచర్ హనుమకొండ సుధాకర్ రిటైర్ ఎంఈఓ,జన్ను బిక్షపతి రిటైర్ ఇంజనీర్ కొండ్ర యాదగిరి రిటైర్ టీచర్ రెడ్డి మల్ల మిర్చి రాములు రిటైర్ లైన్మెన్,ఎర్ర దేవదాస్ రిటైర్ మెడికల్ ఆఫీసర్ పాల్గొన్నారు..

# దుర్గమ్మ హనుమాన్ పోచమ్మగుడి దేవాలయ కమిటీ ఛైర్మన్ ఏకగ్రీవంగా ఎన్నిక..!

## -అధ్యక్షులుగా గుగులోత్ రమేష్ నాయక్ గౌరవ అధ్యక్షులు జీజుల సమ్మయ్య

**సంగెం,మే04(ప్రజాజ్యోతి):** మండలంలోని ఎల్గూర్ స్టేషన్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న దుర్గమ్మగుడి,హనుమాన్ గుడి,పోచమ్మ గుడి,దేవాలయ కమిటీ ని ఆదివారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.నూతన అధ్యక్షులుగా డాక్టర్ గుగులోత్ రమేష్ నాయక్,గౌరవ అధ్యక్షులుగా జిజుల సమ్మయ్య ఉపాధ్యక్షులుగా మోహన్ నాయక్,కన్వీనర్‌గారమేష్‌నాయక్,కోకన్వీనర్‌గాగుగులోతుమహే oదర్ నాయక్,కోశాధికారి వెంకన్న,ఆర్గనైజర్ కమిటీ సభ్యుడిగా శాఖపురి రత్నాకర్,కల్చరల్ కమిటీ సభ్యులుగా ప్రవీణ్ నాయక్, మురళినాయక్,కమిటీసభ్యులుగాబాణోత్ వీరన్న, బొంద్య,



వీరన్న, సక్రు,కేబిరమేష్,తేజావత్ వెంకన్న, సురేందర్, వెంకటేష్,హరిలాల్,శివశంకర వరప్రసాద్, అనిల్,రాజు, రాను,బొజ్జ,ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# నేడు పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం

**పాలకుర్తి మే 04/ ప్రజా జ్యోతి/** కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు కార్యాచరణ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని బృందావన్ గార్డెన్ లో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వరంగల్ ఎంపీ డా కడియం కావ్య వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి,వరంగల్ జిల్లా అబ్జర్వర్స్ అమర్ అలీ ఖాన్, మేడి రవిచంద్ర జనగామ జిల్లా అబ్జర్వర్స్ అద్దంకి దయాకర్, బైకినీ లింగం యాదవ్, మహబూబాద్ జిల్లా అబ్జర్వర్స్ పొట్ల నాగేశ్వర రావు, రవళి రెడ్డి, పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎర్రబెల్లి దయాకర్ రావు

**పాలకుర్తి మే 04/ ప్రజా జ్యోతి/** మండల కేంద్రంలోని బృందావనం గార్డెన్ లో ఆదివారం సిరిగనేని సోమేశ్వరరావు,సునీత ద్వితీయ పుత్రుడు నవనీత్ రావు పూజ వివాహానికి ఆదివారం ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని నూతన వధూవరులను



ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరు నవీన్ బాజీ ఎంపీపీ నాగిరెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాసరావు, అద్దూరి మాధవరావు మండల ,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు

**పాలకుర్తి మే 04 ప్రజా జ్యోతి** పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించుకున్నారు 2004-05 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులు 20 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం పట్ల పూర్వ విద్యార్థులు ఆనంద ఉత్సవాలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గంట రవీందర్, పోతుగంటి నర్సయ్య,పూర్వ ఉపాధ్యాయులు, కిషనరావు హెడ్ మాస్టర్, మహేందర్ రెడ్డి, సంధ్యారాణి, దొంగారి సోమయ్య,, రాధలక్ష్మి, వేంకటేశ్వర రావు,రాజేంద్రప్రసాద్, సలేంద్ర సోమయ్య, పి మహేందర్ రెడ్డి,బలమల్లు, నరబోయిన యకాయ్య పూర్వ విద్యార్థులు, రాపాక అనిల్, జిడి నరేందర్%జ%,గాదేపాక




కిరణ్, సంగి నరేష్,గజెందర్, ముస్కు నిషంత్, దివ్య,న్, సరిత, స్వప్న,కోమల,సుప్రియ,స్వప్న లు పాల్గొన్నారు.

# సోమవారం నుండి గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు

**వర్ధన్నపేట, మే 4 (ప్రజా జ్యోతి ):** వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భూభారతి చట్టం - 2025 అమల్లో భాగంగా జిల్లాలోని వర్ధన్నపేట మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక కావడం జరిగింది. ఇందులో భాగంగా సోమవారం నుండి తేదీ. 5-05-2025 నుండి వర్ధన్నపేట మండలంలో ఉన్న 12 రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులను తేదీల ప్రకారం రెవెన్యూ అధికారులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4



గంటల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అందుబాటులో ఉంటూ సమస్యలుగా ఉన్న భూములకు ధరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది. కావున తేదీల ప్రకారం గ్రామంలో రైతులు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ధరఖాస్తులతో అందుబాటులో ఉండి. భూ సమస్యలు పరిష్కారం చేసుకోగలరు అని వర్ధన్నపేట తాసిల్దార్ విజయసాగర్ తెలిపారు.

# హేమాచల క్షేత్రానికి పోటెత్తిన భక్తులు

**మంగపేట, మే 04 (ప్రజాజ్యోతి):** రెండవ యాదగిరిగుట్టగా ప్రసిద్ధి గాంచిన మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహ స్వామి ఆలయానికి ఆదివారం రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి శ్రీ హేమాచల లక్ష్మీ



నృసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ నెల 08 నుండి స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరుగనుండడంతో ముందుగానే భక్తులు అధిక సంఖ్యలో సందర్శిస్తున్నారు. ఆదివారం సందర్భంగా జరిగే తైలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. దర్శనం అనంతరం స్వామి వారి ఆలయ సమీపంలోని చింతామణి జలధార, ఎద్దుముక్కు ప్రాంతాలను సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన భక్తుల గోత్ర నామాలతో ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి, స్వామి వారి తీర్థప్రసాదాలు అందించి, ఆలయ చరిత్రను, శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి మహిమల గురించి భక్తులకు వివరించారు.

# సిసి కెమెరాల పై అవగాహన

**టేకుమట్ల మే 04 ప్రజాజ్యోతి న్యూస్** :మండలంలోని సుబ్బక్కపల్లె గ్రామంలో సీసీ కెమెరాల పై అవగాహన కల్పించిన ఎస్సై సుధాకర్. గ్రామంలోని పెద్దలు ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయగా గ్రామ ప్రజలతో ఎస్సై మాట్లాడుతూ గ్రామంలో సిసి కెమెరాలు పెట్టుకోవడం వలన ఎలాంటి అవాంఛనీయ



సంఘటనలు అనుమానిత వ్యక్తులు వచ్చిన వారిని గుర్తించవచ్చునని ఒక సీసీ కెమెరా 100 మందితో సమానమని వారు అన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని అవగాహన కల్పించారు.గ్రామ ప్రజలు కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడానికి సుముఖంవ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు, ఫెర్టిలైజర్స్ షాపు యజమానులు,ప్రజా ప్రతినిధులు,గ్రామ ప్రజలు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్వేతార్కలో ఘనంగా వసంతోత్సవాల పూర్ణాహుతి



**వరంగల్, మే 04 (ప్రజాజ్యోతి)::** స్వయంభూ శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో ఆదివారం వసంతోత్సవాల హవన కార్యక్రమ పూర్ణాహుతి నిర్వహించడం జరిగింది. బ్రహ్మశ్రీ దేవుని శశాంక్ శర్మ, పిల్లలమర్రి మోహన కృష్ణ శర్మ, శివ శ్రీనివాస్ శర్మ, మరియు అయినవోలు సాయి కృష్ణ శర్మ ఆధ్వర్యంలో అర్చకుల నడుమ ఈ యొక్క పూర్ణాహుతి క్రతువును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ మరియు దేవాలయ కార్యకర్తలు పలువురు భక్తులు పాల్గొని పునీతులయ్యారు. మరియు ఐదు రోజులపాటుగా కలశలో స్థాపన చేసినటువంటి జలాలను భక్తులందరికీ అవభృత స్నానం చేయించినారు. భక్తులందరికీ వేద మహా ఆశీర్వచనం వేద పండితులు నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ అన్నపూర్ణ భవన్లో అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు అరుణాదేవి, ఉమారాణి, సుప్రజ, సీనమ్మ, రజిత, కవిత, విజయ, కోటి నాగమణి, నాగలక్ష్మి, గౌతమ్ శ్రీకర్, పాక పవన్, పాక యశ్వంత్, పాక సాత్విక్, పాక అశోక్, తుమ్మ శ్రీనివాస్, వరికోల్ వీరేందర్, సాయిరాం, వెంకట సాయి తేజ, దేవులపల్లి సదానందం, మైలవరపు శివరాం, భాగ్యలక్ష్మి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# కోలన్ పెల్లి పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## ఆత్మీయ పలకరింపులు ఆప్యాయతలతో వెల్లివిరిసిన బాల్య స్నేహం.

**రాయపర్తి, మే 4, ప్రజా జ్యోతి:** 20 సంవత్సరాల తర్వాత కలుసుకున్న బాల్య స్నేహితులు ఆనంద సందోహంలో అపూర్వ విద్యార్థుల సమ్మేళనంవరంగల్ రాయపర్తి 20 సంవత్సరాలు కిందట వారంతా కలిసి ఒకే పాఠశాలలో చదువుకున్నారు. తరువాత వివిధ రంగాల్లో స్థిరపడ్డారు. ఆదివారం తిరిగి అదే పాఠశాలలో కలుసుకొని నాటి మధుర జ్ఞాపకాలను నెమరేసుకొని పంచుకున్నారు. దీంతో కొలనుపల్లి జడ్పీఎస్ఎస్ పాఠశాల ఆవరణం ఆనంద పరవశంతో నిండింది. పాఠశాలలో 2004 - 2005 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు వారి ఆత్మీయ సమ్మేళనం అపూర్వంగా జరుపుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ కుటుంబ సభ్యుల బాగోగులు తెలుసుకున్నారు. చదువుతున్న రోజుల్లోని జ్ఞాపకాలను పంచుకొని ఉబ్బి తబ్బి భయ్యా రా కలిసి చదువుకున్న తరగతి గదులను,బ్లాక్ బోర్డులను చూసుకుంటూ ఒక్కింత భావోద్వేగానికి గురయ్యారు. క్రీడా మైదానంలో కలియ తిరుగుతు చిన్న పిల్లల గంతులు వేశారు. అందరూ కలిసి విందు భోజనాలు అరగించి గ్రూప్ ఫోటోలు దిగి నూతన జ్ఞాపకాలను పదిలం చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులు గణేష్,



ప్రసాద్, శ్రీధర్, అయ్య%శీ%గరు శ్రీనివాస్, ఎల్ల రాజులకు పుష్ప గుచ్చాలు, మెమొంటో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ప్రతి సంవత్సరం 10వ తరగతిలో మొదటి, రెండవ, మూడవ స్థానాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 516 రూపాయలు, షీల్డ్ ప్రోత్సాహంకంగా అందిస్తామని పూర్వ విద్యార్థులు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి కావలసిన వాటికి కూడా సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు లకావత్ విజయ్ నాయక్, ప్రకాష్, కుమార్, నగేష్, జనార్ధన్, ప్రవీణ్,ఆలాపన, శ్రీలత, కల్పన, చిన్న, శ్రీలత, స్వాతి , సునీత, మమత తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే గండ్ర

**టేకుమట్ల మే04 ప్రజాజ్యోతి న్యూస్:** మండల కేంద్రంలోని పి.ఆర్.ఎం.ఆర్ గార్డెన్ లో వెంకట్రావుపల్లి(బి)గ్రామ వాస్తవ్యులు నేరెళ్ల శోభ రవిగౌడ్ దంపతుల కుమార్తె చి:ల:సౌ:సుప్రజ వెడ్స్ చి:మహేష్ గౌడ్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్,మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి,కత్తి సంపత్,సట్ల కొమురయ్య, కృష్ణారెడ్డి,తోడేటి కుమార్,పెరుమాండ్ల మొగిలి,సరోత్తంరెడ్డి, నేరెళ్ల శ్రీనివాస్,తిరుపతి,



రామకృష్ణ,చిన్నయ్య, కుమార్,రమేష్,ఐలయ్య,అశోక్,సునీల్, చరణ్,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**ఎల్కతుర్తి మే 4 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఎల్కతుర్తి బస్ స్టేషన్ లో ఇటీవల ప్రారంభించిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను పరిశీలించి కార్యకర్తలు, అధికారులతో కలిసి అల్పాహారం స్వీకరించారు.ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లో నాణ్యమైన ఆహారాన్ని అందిస్తే వ్యాపారం ఆర్థిక వృద్ధి బాగుంటుందని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ మహిళలకు సూచించడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా ఎదగడానికి, మహిళ సాధికారతకు వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని , మహిళా సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, టీపీసీసీ సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్, డాక్టర్ బొల్లిపోగు రమేష్ బాబు, గోలి రాజేశ్వరరావు, పాక రమేష్, గొడిశాల అర్జున్ గౌడ్, గొడిశాల నరేష్ గౌడ్, మంద సుమన్ గౌడ్ ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ ఐకాన్ అవార్డు అందుకున్న 'వరంగల్ శ్రీనివాస్'



**దామెర, మే 04 (ప్రజాజ్యోతి)::** గద్దర్ ఐకాన్ అవార్డును వరంగల్ శ్రీనివాస్ అందుకున్నాడు. సాయి అలేఖ్య సేవా సంస్థ అధ్వర్యంలో గద్దర్ ఐకాన్ అవార్డును స్పీకర్ గడ్డం ప్రసాద్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ అవార్డుతో వరంగల్ శ్రీనివాస్ ను పలువురు అభినందించారు. జానపదం మా ప్రాణ పదం అంటూ వరంగల్ శ్రీనివాస్ ఎన్నో గేయ రచనలు చేసి ఎందరో మేధావుల మన్ననలు పొందారు. ఈ సందర్భంగా వరంగల్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ములుగుజిల్లా వెంకటాపూర్ లోని కర్రెగుటలపై జరుగుతున్న ఖాదర్ ఆపరేషన్ ని వెంటనే నిలిపి చేసి కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలని కోరాడు. ఉగ్రదాడుల దుచర్యలు ఖండిస్తున్నామని పేర్కొన్నాడు. ఈ కార్యక్రమంలో కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నిధులతో సుద్దరేవుల కట్ట మరమ్మతులు



**చెన్నారావుపేట మే 4 (ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలం పాపయ్యపేటలోని సుద్దరేవులకట్ట తాత్కాలిక రహదారి వరదలతో కొట్టుకుపోయింది. దీంతో రైతులు పడుతున్న ఇబ్బందులను చూసి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సిడిఎఫ్ నిధులను మంజూరు చేశారు. ఆదివారం రోజు మోరీలు ఏర్పాటు చేసి మొరం పోయించారు. సుద్దరేవుల కట్ట మరమ్మత్తుల పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లను కోరారు. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.

# టాటా ఏసీ వాహనము ఢీకొని మాజీ సర్పంచి మృతి

**రఘునాథపల్లి,మే4(ప్రజాజ్యోతి):** రఘునాథపల్లి మండలము గోవర్ధనగిరి



గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ముప్పిడి యాదగిరి ఆదివారము సాయంత్రము టాటా ఏసీ వాహనము ఢీకొని తీవ్ర గాయాలు అయినాయి. వెంటనే ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు సంఘటన స్థలానికి రఘునాథపల్లి ఎస్సై నరేష్ యాదవ్ వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి ఇద్దరు కుమారులు భార్య ఉన్నది.

# మొరం దందాతో రోడ్లు దెబ్బతింటున్నాయి

**శాయంపేట మే 4 ప్రజా జ్యోతి :** మండలంలోని పత్తిపాక గ్రామ పక్కన



ఉన్న అసైన్డ్ భూమి నుండి వారం రోజుల క్రితం మట్టి తవ్వకాలు జరిపి టిప్పర్లతో గ్రీన్ ఫీల్డ్ హైవే కి తరలిస్తున్న క్రమంలో కాలనీవాసులు టిప్పర్లను ఆపడంతో అది కాస్త ఆగిపోయింది. ఈ క్రమంలో ఆదివారం పోలీసులు జోక్యం చేసుకొని కాలనీవాసులకు కలిగే ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. పెద్ద పెద్ద వాహనాలు నడవడం వల్ల రోడ్లు దెబ్బతింటున్నాయని, నల్లా పైపులు పగిలిపోయే ప్రమాదం ఉందని, అదేవిధంగా దుమ్ము ఇళ్లలోకి చేరే అవకాశం ఉందని కాలనీవాసులు పోలీసులకు చెప్పారు. దుమ్ము లేవకుండా ఎప్పటికప్పుడు వాటర్ తో రోడ్డుపై స్ప్రే చేయించాలని కోరారు. చిన్నపిల్లలు రోడ్డుపై నడిచే అవకాశం ఉన్నందున మొరం వ్యాపార దారులు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులను కోరారు. పోలీసులు కాలనీవాసులు చెప్పిన విషయాలను తెలుసుకొని వెళ్ళిపోయారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**హసన్ పర్తి, మే-04(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండల పరిధి లోని



మడిపల్లి గ్రామానికి చెందిన చింత కరుణాకర్ కుమారుడు చింత యశ్వంత్ గత 2 నెల్ల క్రితం ప్రమాదవశాత్తు వేడి నీళ్లు పడి ఆస్పత్రి లో చికిత్స పొందుతూ నిన్న రాత్రి మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. ఎమ్మెల్యే వెంట ఆత్మకూరు ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్లపల్లి తిరుపతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిర్ర సుమలత - విజయ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మాచర్ల మహేందర్, మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.